క్లుప్తంగా

‘17న పాలమూరు బంద్ పాటించాలి’

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: బంగ్లాదేశ్‌లో ఘటనలను నిరసిస్తూ ఈనెల 17న పాలమూరు బంద్ నిర్వహించాలని హిందూ ఐక్యవేదిక నాయకుడు మద్ది యాదిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గణేష్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు ఉదయం టీటీడీ కల్యాణ మండపం నుంచి శాంతియుత నిరసన పాదయాత్ర ర్యాలీ ఉంటుందన్నారు.

సీపీఐ నుంచి రామ్మోహన్ తొలగింపు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సీపీఐ పార్టీ నుంచి నాయకుడు రామ్మోహన్‌ను తొలగిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి బాలకిషన్ బుధవారం ప్రకటనలో విడుదల చేశారు. మంగళవారం నిర్వహించిన పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వ్యక్తిగత నిర్ణయాలతో పార్టీ ప్రతిష్టకు రామ్మోహన్ భంగం కలిస్తున్నాడని, ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయని వాటిపై పార్టీ అంతర్గత కమిటీలు వేసి ఆరు నెలల పాటు విచారణ జరిపి తప్పిదాలు నిర్ధారణకు వచ్చిన తర్వాత ఆయన్ను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు.

విజయ్‌కుమార్‌ను సన్మానించిన ఎంపీ

స్టేషన్ మహబూబ్‌నగర్: ఇటీవల న్యూఢిల్లీలో డాక్టరేట్ పొందిన కవి, ఉపాధ్యాయుడు ఎంఎన్.విజయ్‌కుమార్‌ను ఎంపీ డీకే అరుణ బుధవారం జిల్లా కేంద్రంలో అభినందించి సన్మానం చేశారు. విజయ్‌కుమార్ జాతీయ బాష అభివృద్ధి, సాహిత్య రంగానికి చేస్తున్న సేవలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌కే మార్షల్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

నవాబుపేట: మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఎంపీడీఓ జయరాంనాయక్ సోషల్ అడిట్ గ్రామాల వారీగా 54 గ్రామాలలో జరగాల్సి ఉంది. 20 గ్రామాలకు తనిఖీ జరుగుతుంది. మండల స్థాయి పూర్తి సమాచారం గురువారం రానుంది.

జాతీయ జెండాల పంపిణీ

దేవరకద్ర: హర్ ఘర్‌కి తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, నాయకులతో కలిసి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధంగా మండలంలోని చౌదర్‌పల్లి, గోపన్‌పల్లిలో జాతీయ పతాకాలను పంపిణీ చేశారు.

చిన్నారిని చితకబాదిన కరస్పాండెంట్


చిన్నారి వీపుపై గాయం

జడ్చర్ల టౌన్: ఐదేళ్ల చిన్నారిని పాఠశాల కరస్పాండెంట్ కర్రతో చితకబాదిన ఘటన మండలంలోని పోలేపల్లి నవోదయ కాన్సెప్ట్‌స్కూల్‌లో బుధవారం చోటు చేసుకుంది. 1వ తరగతి విద్యార్థి జెస్విత సక్రమంగా చదవటం లేదని పాఠశాల కరస్పాండెంట్ రాందాస్ కర్రతో చేతులు, వీపుపై బాదాడు. ఎర్రటివాతలు పడి రక్తగాయాలయ్యాయి. విషయం తెలుసుకుని చిన్నారి తల్లిదండ్రులు కరస్పాండెంట్‌ను చితకబాది పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా డీఈఓ రవీందర్, ఎంఈఓ మంజులాదేవి సాయంత్రం సందర్శించి విచారణ జరిపారు. పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నందున వెంటనే విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలోకి పంపించేందుకు చర్యలు తీసుకుంటామని డీఈఓ వెల్లడించారు.

కరెన్సీ సేకరణే అభిరుచిగా..!


స్వాతంత్య్రం వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ముద్రించిన ప్రత్యేక స్టాంపులు

1947 స్వాతంత్య్ర దినోత్సవం స్టాంపుల నుంచి నేటి వరకు

- ఆకట్టుకుంటున్న 25వ స్వాతంత్య్ర దినోత్సవ స్టాంపులు, నాణేలు
- ప్రత్యేకత చాటుకున్న ట్రాన్స్‌కో ఉద్యోగి డీఆర్‌వీ ప్రసాదరావు


మంత్రి జూపల్లి కృష్ణారావుతో సన్మానం అందుకుంటున్న డీఆర్‌వీ ప్రసాద్‌రావు (ఫైల్)

స్టేషన్ మహబూబ్‌నగర్: సమాజంలో కొందరు తమకున్న అభిరుచితో ప్రత్యేకంగా గుర్తింపు పొందుతారు. అలాగే జిల్లా కేంద్రానికి చెందిన ట్రాన్స్‌కో ఉద్యోగి డీఆర్‌వీ ప్రసాద్‌రావు దేశ, విదేశాలకు చెందిన పోస్టల్ స్టాంపులు, కరెన్సీ నోట్లను, భారతదేశానికి చెందిన పోస్టల్ స్టాంపులను సేకరించి తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

ఆకట్టుకుంటున్న స్టాంపులు, నాణేలు

వరప్రసాదరావు 25 ఏళ్లుగా వివిధ రకాల నాణేలు, కరెన్సీలు, స్టాంపులు సేకరిస్తున్నారు. దాదాపు 200 దేశాల నాణేలు, 160 దేశాల కరెన్సీ నోట్లను సేకరించారు. స్వాతంత్య్రం వచ్చి 25 ఏళ్ల సందర్భంగా ముద్రించిన స్టాంపులు, నాణేలను ప్రసాదరావు సేకరించి ఇప్పటికీ భద్రపరుస్తూ తన అభిరుచిని చాటుకుంటున్నారు. అదే విధంగా 75 ఏళ్ల స్వాతంత్య్ర వజ్రోత్సవాల సందర్భంగా నాణేలు కూడా సేకరించారు. దేశానికి స్వాతంత్య్రం రాకముందు బ్రిటీష్ హయాంలో ముద్రించిన నోట్లతోపాటు ఇటీవల ముద్రించిన నోట్లను కూడా ప్రసాద్ సేకరించారు. దమ్మిడి నుంచి రూ.10ల నాణేలను సేకరించారు. ప్రసాదరావు వద్ద ఎన్నో అపురూపమైన కరెన్సీ నోట్లు, నాణేలు ఉన్నాయి. ఆయన వద్ద ఉన్న కరెన్సీల్లో ప్రపంచంలోనే అతిపెద్ద రష్యన్ రూబెల్స్ నోటు ఉంది. అలాగే ఇటలీకి చెందిన అతిచిన్న నోటును కూడా ప్రసాదరావు సేకరించారు. తాను సేకరించిన కరెన్సీ నోట్లు, నాణేలు, స్టాంపులను పలుసార్లు ప్రదర్శనకు ఇచ్చారు. తన ప్రదర్శనలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భవిష్యత్‌లో మరిన్ని సేకరిస్తా

కరెన్సీ నోట్లు, పోస్టల్ స్టాంపులు, నాణేలు సేకరించడం అంటే ఎంతో ఇష్టం. గత 25 ఏళ్ల నుంచి సేకరిస్తున్నా. ట్రాన్స్‌కోలో ఉద్యోగిగా పనిచేస్తూనే కరెన్సీ నోట్లు, నాణేలను సేకరిస్తున్నా. నా అభిరుచిని గుర్తించి ఎన్నో సంస్థలు రాష్ట్రస్థాయిలో పురస్కారాలతో సత్కరించడం సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో కూడా మరిన్ని సేకరిస్తా.
– డీఆర్‌వీ ప్రసాదరావు, మహబూబ్‌నగర్

అందుకున్న పురస్కారాలు

కరెన్సీ నోట్లు, నాణేలు, స్టాంపులు సేకరణే లక్ష్యంగా పెట్టుకున్న డీఆర్‌వీ ప్రసాద్‌రావు ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. 2014లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా సన్మానం అందుకున్నారు. జోష్ ఫిల్మ్ అకాడమీచే రాష్ట్రస్థాయిలో నంది పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, మార్వెలెస్ వరల్ రికార్డు సర్టిఫికెట్‌లను పొందారు. జిల్లాస్థాయిలో కూడా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులచే సన్మానం పొందారు.

పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

సాక్షి ఎఫెక్ట్..


శిథిలమైన పాఠశాల గదిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: మూసాపేట మండలం దాసర్‌పల్లిలో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. ఉన్న ఒక్క గదిలోనే ఐదు తరగతులను కొనసాగిస్తున్న సమస్యపై ఈనెల 1న ‘శిథిలావస్థలో దాసర్‌పల్లి పాఠశాల’ శీర్షికన సాక్షి దినపత్రికలో కథనం వెలువడింది. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే శిథిలావస్థకు చేరిన గదిని పరిశీలించారు. గత ప్రభుత్వంలో మన ఊరు, మన బడి కార్యక్రమంలో మొదటి దశలో పాఠశాలను ఎందుకు ఎంపిక చేయలేదని అధికారులను ప్రశ్నించారు. కాగా విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకుని కొత్త భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

పారదర్శకంగా పథకాలందిస్తాం

అడ్డాకుల: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి పారదర్శకంగా అందిస్తామని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలంలో బుధవారం ఆయన పర్యటించారు. నందిపేటలో డిపో మేనేజర్ సుజాతతో కలిసి మహబూబ్‌నగర్–నందిపేట బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. దాసర్‌పల్లిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. వేములలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించారు. మూసాపేట రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సంకలమద్దిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బ్రహ్మంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ విధానాలను తిప్పికొడదాం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, సీఐటీయూ నాయకుడు గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ల సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో విజయబాబు, శ్రీనివాసులు చంద్రకాంత్, జహంగీర్ పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో జనజాగరణ

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక తెలంగాణ చౌరస్తాలో జనజాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చౌరస్తాలో బైఠాయించి అర్ధరాత్రి వరకు నిరసన తెలిపారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు


విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ట్రాన్స్‌కో ఎస్‌ఈ రమేష్‌తో సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం హన్వాడ మండలంలో అత్యవసరమైన చోట రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందజేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్లు పాలమూరు యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, మన్యంకొండ, భగీరథకాలనీ, బుద్ధారం, ఏనెమీదితండాలో పనుల పురోగతిపై ఆరాతీశారు. యూనివర్సిటీ వద్ద స్థల సమస్య ఉందని ఎస్‌ఈ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.

అందరిపై అమ్మవారి ఆశీస్సులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక వీరన్నపేటలోని మేదర సంఘం ఆధ్వర్యంలో మల్లేశ్వరిమాత (మల్లెలమ్మ) విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో తన సొంత నిధులతో నిర్వహించే ఈఏపీసెట్, నీట్ శిక్షణ తరగతి గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, కౌన్సిలర్ అంజయ్య, భగవంతాచారి, కౌసర్‌జహాన్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను సన్మానించిన రెడ్‌క్రాస్ బృందం



పాలమూరు: రాష్ట్ర గవర్నర్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిష్ణు దేవ వర్మను బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో పాలమూరు రెడ్‌క్రాస్ బృందం సన్మానించారు. ప్రత్యేక జ్ఞాపిక, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పాలమూరు రెడ్‌క్రాస్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ గవర్నర్‌కు వివరించారు.

ఈఎస్‌ఐ డిస్పెన్సరీలో అందని వైద్యసేవలు


ఉదయం 11:30 దాటినా డాక్టర్ రాకపోవడంతో డిస్పెన్సరీ వద్ద వేచి ఉన్న రోగులు

జడ్చర్ల టౌన్: కార్మికుల ప్రయోజనం కోసం ఏర్పాటైన ఈఎస్‌ఐ డిస్పెన్సరీలో వైద్య సేవలు అందడం లేదు. నిత్యం వైద్యుడు ఆలస్యంగా రావడంతో బాధితులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. పనిచేస్తున్న వైద్యుడు బదిలీ కాగా.. మహబూబ్‌నగర్‌లో పనిచేస్తున్న రాఘవేందర్ ఇక్కడికి వచ్చారు. అయితే ఈయన 11.30 గంటలు దాటాక ఆయన వస్తుండటంతో ఆయా ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. మంగళవారం ఏకంగా 12 గంటలకు విధులకు వచ్చిన ఆయన బుధవారం 11.40 గంటల విధులకు రావడం విశేషం. ఈ విషయమై ‘సాక్షి’ సదరు వైద్యుడిని వివరణ కోరగా తనను మళ్లీ మహబూబ్‌నగర్ డిస్పెన్సరికి బదిలీ చేయాలని కోరానని చెప్పారు.

బీసీ కులగణన చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

జడ్చర్ల టౌన్: బీసీ కులగణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చౌరస్తాలో జూలూరు గౌరిశంకర్ రాసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పోరు మా వాటా మాకే అన్న పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. రాష్ట్రంలో 12,769 పంచాయతీలు ఉన్నాయని, సగానికిపైగా జనాభా ఉన్న బీసీల చేతుల్లోకి 6వేలకుపైగా గ్రామరాజ్యాలు రావాల్సి ఉందన్నారు.

ఎంవీఎస్‌లో యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాలల్లో ర్యాగింగ్ ఒక పెను భూతంగా మారిందని, విద్యార్థులు సోదర భావంతో కళాశాలలో మెలగాలని సూచించారు. సూర్యనారాయణ, ఖాదర్‌వలీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జెడ్పీ సీఈఓ

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ఇటీవల జెడ్పీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్య పరిష్కారించాలని ఎమ్మెల్యే సూచించారు.

వసతి గృహాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

జడ్చర్ల టౌన్: మండలంలోని మైనార్టీ బాలుర, బాలికల గురుకులాలతో పాటు ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను రాష్ట్ర విజిలెన్స్ డీఎస్పీ రాజశేఖర్, ఎస్‌ఐ రాజు బుధవారం సందర్శించారు. భోజన వసతి, మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల ముఖాముఖి అయ్యి మాట్లాడారు. వసతి గృహాల్లో విద్యార్థుల నాణ్యతా ప్రమాణాలు పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆరాతీశారు. జడ్చర్లతోపాటు మహబూబ్‌నగర్‌లోని రెండు హాస్టళ్లను వారు సందర్శించారు.

సభ్యత్వ నమోదు

మహమ్మదాబాద్: ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేది తమ సంఘమేనని పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పాండుగౌడ్, హన్మంతు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని జూలపల్లి, గాధిర్యాల్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

కవిత పోటీలలో ప్రతిభ

కోయిల్‌కొండ: అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్ కవిత పోటీలలో మండలంలోని సూరారం ఉన్నతపాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జోషి మధుసుదనశర్మ ప్రతిభ కనబరిచారు. తెలుగువెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో జోషి మధుసుదనశర్మ రాసిన దేశభక్తి గేయానికి 30 ఉత్తమ గేయాల్లో స్థానం దక్కింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

బంద్ ప్రశాంతం


అడ్డాకులలో వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

సాక్షి, నెట్‌వర్క్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం అడ్డాకుల, మహమ్మదాబాద్, మిడ్జిల్, కోయిల్‌కొండలో హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. యువకులు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించగా వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అనంతరం హిందువులపై జరుగుతున్న దాడులను భారత ప్రభుత్వం అరికట్టాలని కోరారు.

లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

పాలమూరు: లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయితే శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్‌కే భావన తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ధర్మాపూర్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సెప్టెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ కేసులు రాజీ అయ్యే అవకాశం ఉంటుందన్నారు.

వైద్యులపై దాడులు కట్టడి చేయాలి

పాలమూరు: దేశ వ్యాప్తంగా వైద్యులపై జరుగుతున్న దాడులను కట్టడి చేయడంతో పాటు కారకులపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు కాశీ ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థిని హత్య నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తెలంగాణ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా జిల్లా జనరల్ ఆస్పత్రిలో పని చేస్తున్న జూనియర్ వైద్యులు విధులు బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

జడ్చర్ల టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకుడు కిల్లెగోపాల్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం కార్యాలయం వద్ద రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. దీక్షలకు జిల్లా కార్యదర్శి కురుమూర్తి సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. దశలవారీగా ఆందోళనలు చేస్తున్నప్పటికి మున్సిపల్ కమిషనర్ స్పందించకుండా ఉండటం తగదన్నారు.

వసతి గృహాలకు మెడికల్ కిట్లు ఇవ్వండి

మహబూబ్‌నగర్ రూరల్: జిల్లాలోని వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు తరచూ జ్వరాల బారిన పడుతున్నారని, రాత్రి పూట కడుపు నొప్పి వస్తే మందులు లేవని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యంరాజు, కార్యదర్శి కుర్మయ్య తెలిపారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏఓను కలిసి వసతిగృహాలకు మెడికల్ కిట్లు సరఫరా చేయాలని కోరారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక 15వ వార్డు పరిధిలోని చిన్నదర్పల్లి, చిర్మల్‌కుచ్చతండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కౌన్సిలర్ డి.లతాశ్రీ టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శైలజ, స్వప్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటాం

నవాబుపేట: మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని రుక్కంపల్లి చెందిన ఉపాధ్యాయుడు మరికంటి బాల్‌రాజ్ ఆకస్మిక మరణంతో ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు డీఈఓ రవిందర్, ఓపెన్‌స్కూల్స్ డైరెక్టర్ సోమిరెడ్డి, ఎంఈఓ రాజు నాయక్, హర్షవర్ధన్‌రెడ్డి పలువురు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ

జడ్చర్ల టౌన్: పట్టణంలో ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణానికి బుధవారం జిల్లా ఫైర్ ఆఫీసర్ కిశోర్ భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం కోసం సహకరిస్తున్నందుకు హెట్రో కంపెని ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఫైర్‌స్టేషన్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో హెట్రో ప్లాంట్ హెడ్ రామకృష్ణ, రవికిరణ్, బుక్క వెంకటేశం, ఫైర్ ఆఫీసర్ రాజేందర్ పాల్గొన్నారు.

సారా, నల్లబెల్లం స్వాధీనం

మహమ్మదాబాద్/గండేడ్: ఉమ్మడి గండేడ్, మహ్మదాబాద్ మండలాల్లో బుధవారం ఎ క్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మదాబాద్ మండలంలోని బొమ్మికుంటతండా, కొలిమికుచ్చతండా, సామలబండతండా, మంగంపేట్ తండా, కనికెళ్లకుంటతండా, ముందలితండా, వెన్కితండా, గండేడ్ మండలంలోని జిన్నారంతండా, పలుగు, పరుగులతండాలో దాడులు నిర్వహించారు. జిన్నారంతండాలో 150లీటర్ల ఊటబెల్లం ధ్వంసం చేశారు. మంగంపేట్‌తండాలో ఆరు లీటర్ల సారా, 10కిలోల నల్లబెల్లం పట్టుకుని కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

వివాహిత అదృశ్యం

నవాబుపేట: మండలంలోని కాకర్లపహాడ్ చెందిన వివాహిత అదృశ్యమైందని భర్త బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దండు మనెమ్మ ఈ నెల 7వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటికి వెళ్లింది. ఆమె భర్త పొలం నుంచి వచ్చి చూడగా కనిపంచలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త రాములు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ విక్రమ్ తెలిపారు.

క్విజ్ పోటీలు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని డా.బీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సామాజిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రాఘవేంద్రరెడ్డి, నాగరాజు, నందకిశోర్, నర్సింహ, జగన్ పాల్గొన్నారు.

పీయూలో ఎక్స్‌టెన్షన్ లెక్చర్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్స్‌టెన్షన్ లెక్చర్ నిర్వహించారు. ఈ మేరకు తెలుగు శాఖ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు సూర్యధనుంజయ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో వస్తున్న మార్పులు ధోరణులు ఎప్పటికప్పుడు విద్యార్థులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.

గుర్తు తెలియని యువకుడు మృతి

జడ్చర్ల: కొత్త బస్టాండ్ వద్ద జంజం హోటల్ వద్ద జాతీయ రహదారిని దాటుతున్న గుర్తుతెలియని యువకుడి(30)ని హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. దీంతో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి, మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (Sol Id: 33100) - మహబూబ్‌నగర్ రీజియన్.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
To తేది: 12-08-2024

రుణగ్రస్తుడు : M/s న్యూ సనా ఫర్నీచర్ హౌస్, ప్రొప్రైటర్: శ్రీ మహ్మద్ మహ్మూద్ అలీ, చిరునామా- : ఇ.నం.6-5-55/ఇ/1, హబీబ్‌నగర్, మహబూబ్‌నగర్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001 మొబైల్ నం.9642387891	ప్రొప్రైటర్: శ్రీ మహ్మద్ మహ్మూద్ అలీ తండ్రి లేట్ మహమ్మద్ సాధిక్ అలీ, M/s న్యూ సనా ఫర్నీచర్ హౌస్, ముఖ్య ప్రొప్రైటర్, చిరునామా- : ఇ.నం.6-5-55/ఇ/1, హబీబ్‌నగర్, మహబూబ్‌నగర్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్ నం.9642387891
హామీదారు-1: శ్రీ మహమ్మద్ సాధిక్ అలీ, చిరునామా- : ఇ.నం.6-5-55/ఇ/1, హబీబ్‌నగర్, మహబూబ్‌నగర్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్ నం.9642387891	శ్రీ మహమ్మద్ అంజద్ అలీ తండ్రి లేట్ మహమ్మద్ సాధిక్ అలీ, చిరునామా- : ఇ.నం.6-5-55/ఇ/1, హబీబ్‌నగర్, మహబూబ్‌నగర్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్ నం.9642387891

సర్/మేడమ్
విషయము : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంకుకు బకాయి మొత్తం రాబట్టు కొనుటకు శ్రీ మహ్మద్ మహ్మూద్ అలీ తండ్రి లేట్ మహ్మద్ సాధిక్ అలీ మరియు శ్రీ మహ్మద్ అంజద్ అలీ తండ్రి లేట్ మహ్మద్ సాధిక్ అలీకి చెందిన ఆస్తుల విక్రయం ... సెక్షన్ 13(2) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 33100-మహబూబ్‌నగర్-1, ..., మహబూబ్‌నగర్-509001, ... 02-05-2024 తేది గల డిమాండ్ నోటీసు జారీ చేసి, ... సెక్షన్ 13(4) ... 09-07-2024న ... స్వాధీనం చేసుకున్నారు. ... 30 రోజుల తరువాత ... ఇ-వేలం ... సెక్షన్ 13(8)లో పేర్కొన్న విధంగా మీరు ఆస్తిని విడిపించుకోవచ్చును.

ఆస్తి షెడ్యూల్
శ్రీ మహ్మద్ మహ్మూద్ అలీ తండ్రి లేట్ మహ్మద్ సాధిక్ అలీ మరియు శ్రీ మహ్మద్ అంజద్ అలీ తండ్రి లేట్ మహ్మద్ సాధిక్ అలీకి చెందిన, తెలంగాణ రాష్ట్రం-509001, మహబూబ్‌నగర్ పోస్ట్, మున్సిపాలిటీ మరియు జిల్లా, అప్పన్నపల్లి, ... గ్రామంలో గల 1303 చ.గజాల విస్తీర్ణం గల సర్వే నం.177/2, 172/4 176/యు, 172/ఏ మరియు 172/1ఇ లోని ఖాళీ ప్లాట్ నం.185, 186, 187, 188 మరియు 189 సరిహద్దులు: తూర్పు : 26 అడుగుల రోడ్డు, పశ్చిమం : ప్లాట్ నం.184 మరియు ఇతరుల భూమి, ఉత్తరం : 33 అడుగుల రోడు, దక్షిణం : ప్లాట్ నం.190.

ప్రదేశం: మహబూబ్‌నగర్ సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
తేది: 12.08.2024 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-1







